RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి184 పేజీలు 04 శుక్రవారం19 డిసెంబర్2025

# 2029లో కూడా ఇదే రిపీట్

- మా ప్రభుత్వం పై ప్రజలు సంపూర్ణ విశ్వాసం
- ప్రతిపక్ష పార్టీలు ఉనికి కోసం పోరాటం..



మన సాక్షి గొంతుక డెస్క్ ఈ ఫలితాలు ప్రజాస్వామ్యానికి దక్కిన విజయమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన తరుణంలో ప్రజలు కాంగ్రెస్ పాలనపై పూర్తి నమ్మకాన్ని ఉంచారని ఈ తీర్పు స్పష్టం చేస్తోంది. 2029 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇదే తరహా ఫలితాలు పునరావృతమవుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.మా ప్రభుత్వంపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం చూపించారు

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 12,702 పంచాయతీల్లో ఎన్నికలు అత్యంత ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగాయి. మొత్తం ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 7,527 స్థానాలను కైవసం చేసుకోగా, మరో 808 చోట్ల పార్టీ రెబల్ అభ్యర్థులు గెలుపొందారు. వెరసి 8,335 పంచాయతీల్లో కాంగ్రెస్ జెండా ఎగిరింది. అంటే సుమారు 66 శాతం గ్రామాల్లో అధికార పార్టీ మద్దతుదారులు విజేతలుగా నిలిచారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలే ఈ విజయానికి అసలు కారకులని ముఖ్యమంత్రి కొనియాడారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.వచ్చే 2029 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రెండు బై మూడు (2/3) వంతుల మెజార్టీతో తిరిగి అధికారాన్ని చేపడుతుందని ముఖ్యమంత్రి జోస్యం చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడమే కష్టమని ఈ ఫలితాలు హెచ్చరిస్తున్నాయని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుత ఫలితాలను అద్భుతం అని అభివర్ణిస్తున్న విపక్ష నేతలు 2029లో కూడా ఇటువంటి అద్భుతాన్ని చూడటం ఖాయమని స్పష్టం చేశారు



# బీఆర్ఎస్ గెలుపుకు భువనగిరి నుంచే పునాది

మన సాక్షి గొంతుక డెస్క్ బిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం ప్రారంభమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో సాధించబోయే అఖండ విజయాలకు యాదాద్రి భువనగిరి జిల్లా గడ్డ పునాది వేసిందన్నారు.రెండేళ్ల కిందట అసెంబ్లీ ఎన్నికల్లో కొద్దిపాటి ఓట్ల తేడాతో నిరాశ ఎదురైందని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ నేడు భువనగిరిలో 56 మంది, ఆలేరులో 74 మంది, మునుగోడులో 15 మంది, తుంగతుర్తిలో 9 మంది, నకిరేకల్‌లో 7 మంది.. ఇలా జిల్లా వ్యాప్తంగా మొత్తం 161 మంది సర్పంచులను గెలిపించుకోవడం సామాన్య విషయం కాదని ఆయన కొనియాడారు. ఈ విజయం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులకు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చిందని%ా%. లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో గులాబీ జెండా మళ్లీ రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు.

# చంద్రబాబుకి పురస్కారం రాష్ట్రానికి గర్వ కారణం

మన సాక్షి గొంతుక డెస్క్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎకనమిక్ టైమ్స్ సంస్థ 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' పురస్కారాన్ని ప్రకటించడం సంతోషదాయకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.చంద్రబాబు నాయుడు నాయకత్వ శైలి ఎంతో స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం, నవతరం భవిష్యత్తు కోసం ఆయన అమలు చేస్తున్న పాలన విధానాలు, పారిశ్రామికవృద్ధికి చేపడుతున్న సంస్కరణలు కచ్చితంగా సత్ఫలితాలనిస్తాయని అభిప్రాయపడ్డారు. ఆయనకు దక్కిన ఈ అవార్డు రాష్ట్రమంతటికీ గర్వ కారణంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ పురస్కారం ద్వారా రాష్ట్రానికి ఒక బ్రాండ్ ఇమేజ్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# గాంధీజీ పేరు తీసేస్తే చరిత్ర మారుతుందా?



మన సాక్షి గొంతుక డెస్క్ పేరు తీసేస్తే చరిత్ర మారుతుందా? ఉపాధి హామీ పథకం పేరు మార్పు గాంధీజీని అవమానించినట్లేనని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజం ఎత్తారు

# ఆధారాలు ఉన్నా పార్టీ మారలేదనడం ఘోరం..



మన సాక్షి గొంతుక డెస్క్ బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టిన స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా తీర్పును వెలువరించడం దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిఅన్నారు.పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లుగా స్పష్టమైన ఆధారాలు ఉన్నా పార్టీ మారలేదని స్పీకర్ చెప్పడం విచారకరమని అన్నారు. భారత రాజ్యాంగం, చట్టాలపై కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఏమాత్రం గౌరవం లేదన్నారు. నాడు బీఆర్ఎస్.. నేడు కాంగ్రెస్ పార్టీలు ఫిరాయింపు చట్టానికి నిలువునా తూట్లు పొడిచాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలుగు రాష్ట్రాలపై చలి పంజా..



మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. రాత్రి సమయాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోతున్నాయి. రానున్న రెండు మూడు రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. అలాగే రాగల రెండు రోజుల్లో రాష్ట్రంలో పొడి వాతావరణమే ఉంటుందని పేర్కొంది. ఏజెన్సీ ప్రాంతాల్లో చలితీవ్రత మరింత ఎక్కువగా ఉంటోంది. పొగమంచు కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వాహనదారులు. ఈనెల 21వరకు చలి తీవ్రత ఎక్కువగా ఉంటుందని.. రాబోయే మూడ్రోజులూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తోంది వాతావరణశాఖ.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కేటాయించిందా




**మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ డిసెంబర్ 18** హైదరాబాద్ లోని హిమాయత్ నగర్ లో గల బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయము రాజ బహదూర్ గౌర్ కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలోకామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత బీసీ బిల్లును శాసనసభలో ఆమోదించి కేంద్రానికి పంపితే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి వారు బీసీ బిల్లు ఆమోదం పొందకుండా మోకాలడ్డారని, ఆ సందర్భంలో తమ పార్టీ తరపున బీసీలకు 42 శాతం కల్పిస్తామని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు ప్రకటించి ఉన్నారని ఏ జిల్లాలో 42 శాతం రిజర్వేషన్ కల్పించారో శ్వేత పత్ర%శీ% విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.త్వరలో రానున్న ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో నైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే..... చట్టం వచ్చాకే ఎన్నికల నిర్వహించాలని తొందరపడి ఎన్నిక నిర్వహించి బీసీలకు అన్యాయం చేయవద్దని ఆయన కోరారు తప్పుడు ప్రకటనలతో ఎన్నికలకు వెళితే ఫలితాలు కూడా అదే పద్ధతిలో వస్తాయని గ్రామపంచాయతీ ఎన్నికలు నిరూపించాయని కోమాలో ఉండి, సుప్త చేతనావస్త లో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మళ్లీ ప్రజాక్షేత్రంలో ఊపిరి పోసుకున్న విషయాన్ని పాలకులు నిశితంగా గమనించాలని బీసీలు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని గత శాసనసభ ఎన్నికల్లో ఓట్లు వేయడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని గమనంలో ఉంచుకొని బీసీలకు న్యాయం చేసే దిశగా ప్రయాణం చేయాలని అఖిల పక్షాన్ని ప్రధాని వద్దకు తీసుకెళ్లి బీసీ బిల్లు ఆమోదించేలా కేంద్రంపై ఒత్తిడి చేయాలని అవసరమైతే దేశ వ్యాపిత ఉద్యమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన- స్వతంత్ర సర్పంచి అభ్యర్థి ఆంగో తు రవి నాయక్



**రామగుండం పట్టణం . మన సాక్షి గొంతుక.** ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే రాజు ఠాగూర్ వద్ద పార్టీలో చేరిన- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి ఆంగోతు రవి నాయక్ పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామానికి చెందిన అంతర్గాం స్వతంత్ర సర్పంచి అభ్యర్థి గా గెలిచిన ఆంగోత్ రవి నాయక్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో శాసనసభ్యులు రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ వద్ద కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ మాట్లాడుతూ విద్యావేత్త, యువ నాయకుడు టి టి ఎస్ అంతర్గం సర్పంచ్ అభ్యర్థి అంగోత్ రవి నాయక్ వారి మిత్రబృందంతో పార్టీలోకి రావడం చాలా ఆనందకరమని, రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఏ పార్టీ నుండైనా కావచ్చు, స్వాతంత్ర అభ్యర్థులైన కావచ్చు, మా పార్టీలో చేరుతున్నారని దానికి కారణం గ్రామం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు కావచ్చు కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలు, గెలిచినటువంటి సర్పంచి అభ్యర్థులు గ్రామాన్ని అభివృద్ధి చెందించాలంటే వారు కాంగ్రెస్ ప్రభుత్వంలో పని చేసినప్పుడే గ్రామ అభివృద్ధి సాధించవచ్చు అనే ఉద్దేశంతో ప్రతి సర్పంచ్ అభ్యర్థి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ లో ఉన్నటువంటి, గెలిచినటువంటి సభ్యులను పార్టీలోకి వచ్చినటువంటి సభ్యులను ఆహ్వానిస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆంగోత్ రవి నాయక్ మాట్లాడుతూ మా గ్రామ పంచాయతీ అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీ తోటే సాధ్యమవుతుందనే ఉద్దేశంతో నేను స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా గెలిచి నా మిత్ర బృందంతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని, రామగుండం ఎమ్మెల్యే రాజు ఠాగూర్ మాకు సహాయ, సహకారాలు అందించి మాకు తోడుగా ఉండి గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి చెందే విధంగా మాకు వెన్న అంటూ ఉంటారని నమ్మకంతో ఆంగోత్పార్టీలో చేరడం జరిగిందని ఆంగోత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్ వారి మిత్ర బృందం, గ్రామ మహిళలు, పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆంగోతు సూరి నాయక్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# షేక్ ఖాసింబికి ఘన సన్మానం.





**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్** చింతకాని మండలం నాగులవంచ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 12వ వార్డులో 108 ఓట్ల మెజారిటీతో గెలిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి షేక్ ఖాసింబిని బైపాస్ రోడ్డు సెంటర్లో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి కందరబోయిన కొండలరావు అధ్యక్షత వహించారు.సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులుఆలస్యం రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్ని డబ్బులు ఎదజల్లిన 12వ వార్డు ప్రజలు బీఆర్ఎస్,బిజెపి,సిపిఎం కార్యకర్తల కృషితో కాసింబీ ఘన విజయం సాధించారని, మూడు పార్టీల కార్యకర్తలను, ఎస్ కే మీరాను అభినందించారు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ మాట్లాడుతూ రైతుబంధు మహిళలకు ఇవ్వాల్సిన మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఇవ్వాల్సిన 2500/-మొదలైన పథకాలను తుంగలో తొక్కినది అన్నారు. సర్పంచిగా డబ్బు వెదజల్లి గెలిచిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మునుకుంట్ల నాగరత్నం,వంకాయలపాటి. త్రివేణి,తోటకూరి రమాదేవి, అంబటి జ్యోతి,మాజీ సర్పంచ్ సామినేని అప్పారావు,సిపిఎం డివిజన్ నాయకులు ఆలస్యం రవి,తోటకూరి వెంకట నరసయ్య,టిఆర్ఎస్నాయకులు వంకాయలపాటి లచ్చయ్య,వంకాయలపాటి సత్యనారాయణ,మండల బిజెపి అధ్యక్షులు కొండ గోపి,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,అంబటి వెంకటి,సామినేని బాబురావు, కొల్లి బాబు,రౌతు అప్పారావు,తోటకూరి చిన్న,బట్టు తిరుపతిరావు,కాసాని బుచ్చిబాబు,తాత శ్రీను, కొరకొప్పుల బాబు,అంబటి సత్యనారాయణ,కందిమల్ల పుల్లయ్య,వంకాయలపాటి శివ,ఉద్దండు,ముప్పిడి వెంకన్న,ఎస్కే మీరా,సిపిఎం,బి ఆర్ ఎస్,బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి


**స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 18, (మనసాక్షి గొంతుక)**విద్యార్థులు శ్రద్ధగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని స్టేషన్ ఘన్‌పూర్ మాజీ వైస్ ఎంపిపి, చల్లా సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం స్టేషన్ ఘన్‌పూర్ పట్టణానికి చెందిన ఎంబిబిఎస్ మాతంగి సంగీతకు హైదరాబాద్, ప్రగతినగర్ పట్టణంలోని పట్టాభి రామాంజనేయ స్వామి దేవస్థానం ద్వారా ఇరవై ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి ఎంఎన్ఆర్ మెడికల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న సంగీత ఫీజు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో పట్టాభి రామాంజనేయ స్వామి దేవస్థానం ద్వారా స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతినగర్ ఆలయ కమిటీ చైర్మన్ చల్లా ఉమాసుధీర్ రెడ్డి, కార్యదర్శి ధనరాజు, కమిటీ సభ్యులు రాములు, రంగారెడ్డి, తులసీదాసు, రవీందర్, జయ, అరుణ, అరవింద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# వ్యాల్ల హరీష్ రెడ్డి ఆర్థిక చేయూత



**గోదావరిఖని పట్టణం. మన సాక్షి గొంతుక.**రామగుండం 21,22 డివిజన్లో పలు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులుగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా లక్ష్మీపురం గ్రామానికి చెందిన పొన్నం రాజయ్య గౌడ్.అల్లుడు కొయ్యడ సతీష్ పక్షవాతంతో బాధపడుతున్నడు, ఇటీవల అదే గ్రామానికి చెందిన అంబటి శంకర్ రెడ్డి అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నడు విషయం తెలుసుకొన్న బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,వ్యాల్ల హరీష్ రెడ్డి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు అదేవిధంగా ఒక్కో కుటుంబానికి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి చేతుల మీదుగా అందించారు, ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ సమస్యను తెలిపిన వెంటనే స్పందించి వారే ప్రత్యక్షంగా వచ్చి వారి చేతుల మీదుగా ఆర్థిక సాయం బాధిత కుటుంబాలకు అందించిన వ్యాల్ల హరీష్ రెడ్డి కి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, 14 వ డివిజన్ (ఓల్డ్ ) ప్రజలందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ స్వామి, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మేకల రామస్వామి,బోట్ల పోషం, బి ఆర్ ఎస్ పార్టీ యువజన విభాగ అధికారప్రతినిధి బూరుగు వంశీ కృష్ణ, సిగిరి రాము, కొండ సురేష్, పోయిల రవి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి:



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)**శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 9వ వార్డు క్రిస్టల్ కాలనీలో డ్రైనేజీ పైపులైన్లు పగిలి మురుగునీరు నిత్యం రోడ్డుపై ప్రవహిస్తుంది. మురుగునీటి వాసన వల్ల దోమలు, ఈగలు పెరిగి కాలనీవాసులు రోగాలు బారిన పడుతున్నారని ఆరోపించారు. స్కూలుకు వెళ్లే విద్యార్థులు, డ్యూటీలకు వెళ్లే ఉద్యోగస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సిసి రోడ్ల నిర్మాణం గురించి గత అక్టోబర్ నెలలో కాలనీవాసులు కమిషనర్ ను కలిసి కాలనీలోని పలు సమస్యల గురించి చెప్పి, వినతి పత్రం అందజేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ యోగేష్ కుమార్ కు వినతి పత్రం అందజేసి సమస్యలను తీర్చమని వేడుకున్నారు.

### సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో  ఏర్పాటు చేసిన గ్రాండ్

# సెమీ క్రిస్మస్ వేడుక

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్



మధిర మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు గురువారం ఉదయం సెయింట్ ఫ్రాన్సిస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తాసిల్దారు రాంబాబు ముందుగా ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి విద్యార్థిని విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సభలో మధిర మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఎల్లప్పుడు ప్రేమను, కరుణను,క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు.ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని అన్నారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మరియు ప్రెవెన్షియల్ సుపీరియర్ ఎఫ్ఎంఎస్సి ఇండియా సిస్టర్ సునీ జాకో,పాఠశాల కరస్పాండెంట్ మేరీ థామస్,ప్రిన్సిపల్ సిస్టర్ ఆన్ బేబీ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు అందరూ పాల్గొని సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా 25 సంవత్సరాలుగా ఒకే ప్రైవేట్ స్కూల్లో పనిచేస్తూ సిల్వర్ జూబ్లీ జరుపుకున్నటువంటి సీనియర్ ఉపాధ్యాయులు పెద్ది లక్ష్మీ  మరియు ఎం వెంకటనారాయణ ను పాఠశాల హెచ్ఎం కరస్పాండెంట్ వైస్ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## వంగవీడు లో నైతిక విజయం

## బిఆర్ఎస్ దే లింగాల కమల్ రాజు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్

మధిర మండలం వంగవీడు గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అనేక అడ్డదారులు తొక్కింది మొదట 3 ఓట్లతో బిఆర్ఎస్ అభ్యర్థి గెలిచినప్పటికి అదికారంని అడ్డం పెట్టుకుని బట్టి గారి మెప్పు కోసం అధికారులు 4 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించటాన్ని తీవ్రంగా ఖండించారు.ఈరోజు వంగవీడు గ్రామంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు.ఈ నమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారు నాగేశ్వర్ రావు నాయకులు చావా వేణుబాబు బొగ్గుల వీరారెడ్డి మధిర పట్టణం కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు వైవి అప్పారావు వంకాయలపాటి నాగేశ్వరరావు ఆళ్ల నాగబాబు దర్శి బత్తుల శ్రీనివాస రావు మురళి తదితరులు పాల్గొన్నారు.అనంతరం మధిర పట్టణంలోని పలు కుటుంబాలను పరామర్శించారు.




## మాడుగులలో సుంకిరెడ్డి

## మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

మాడ్గుల. మన సాక్షి గొంతుకకల్వకుర్తి నియోజకవర్గ ప్రజల ఆరోగ్య సంక్షేమ లక్ష్యంగా మాడుగుల పట్టణ కేంద్రంలో సుంకిరెడ్డి మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ ప్రధాన కార్యనిర్వాహక అధికారి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో, ఐక్యత ఫౌండేషన్ మరియు శంకర నేత్రాలయ చెన్నై వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నారు.ఈ శిబిరం డిసెంబర్ 21 ఆదివారం నుంచి 29 సోమవారం వరకు తొమ్మిది రోజుల పాటు మాడుగుల పట్టణ కేంద్రంలోని శ్రీ వాసవి ఫంక్షన్ హాల్‌లో (ఆమనగల్ రోడ్డు) ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించనున్నారు.ఈ మెగా శిబిరంలో ఉచిత కంటి పరీక్షలతో పాటు అవసరమైన వారికి ఉచితంగా కంటి శుక్లాల శస్త్రచికిత్సలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శిబిరానికి హాజరయ్యే వారు ఆధార్ కార్డు జిరాక్స్ తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు.మాడుగుల మండల కేంద్రంలో తొమ్మిది రోజుల పాటు జరుగనున్న ఈ ఉచిత కంటి వైద్య శిబిరం సేవలను మండల ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు వారు తెలిపారు.

# బీజేపీ కక్షకు కాంగ్రెస్ ఎదురుదాడి..!

### శంషాబాద్‌లో కాంగ్రెస్ మహాధర్నాఏఐసీసీ పిలుపుకు భారీ స్పందన



మన సాక్షి గొంతుక  రంగారెడ్డి జిల్లా (శంషాబాద్):నేషనల్ హెరాల్డ్ కేసు పేరుతో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ ఏఐసీసీ పిలుపుమేరకు శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ మహాధర్నా నిర్వహించారు.రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్ల నరసింహారెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ మహాధర్నాకు షాద్‌నగర్, శేర్లింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంఘీభావం తెలిపారు.చల్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభుత్వం రాజకీయ ఆయుధాలుగా మార్చిందని మండిపడ్డారు. దేశానికి సేవ చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై తప్పుడు కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి మచ్చగా పేర్కొన్నారు. బీజేపీ ప్రతీకార రాజకీయాలకు కాంగ్రెస్ ఎప్పటికీ భయపడదని, అవసరమైతే మరింత తీవ్రంగా పోరాడుతామని వాచ్చరించారు.షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాద స్థితిలో ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ నేతలను లక్ష్యంగా చేసుకుంటోందని బీజేపీపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇలాంటి రాజకీయ కేసులు తెరపైకి తెస్తున్నారని అన్నారు.ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్ రామ్ రెడ్డి ముదిరాజ్, కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ కేసు పూర్తిగా రాజకీయ కుట్రేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని బలహీనపరచాలనే దురుద్దేశంతోనే బీజేపీ ఈ చర్యలకు దిగిందని మండిపడ్డారు.రంగారెడ్డి జిల్లా మాజీ జడ్పీ చైర్‌పర్సన్ అనితా రెడ్డి, బడంగ్‌పేట్ మాజీ చైర్‌పర్సన్ పారిజాత నర్సింహారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రతో ముడిపడిన నేషనల్ హెరాల్డ్‌పై దాడులు చేయడం దేశ చరిత్రను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లనగ్రోవిల సంజయ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ శ్రేణులన్నీ ఐక్యంగా నిలబడి బీజేపీ అరాచక విధానాలకు ఎదురొడ్డి పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ మహాధర్నాలో ఎఐటీయుసి నాయకుడు రాజిరెడ్డి, శేర్లింగంపల్లి కంటెస్టెడ్ అభ్యర్థి జగదీష్, పీసీసీ ప్రధాన కార్యదర్శులు సదాలక్ష్మి, జంగారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జలపల్లి నరేందర్, పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్, మైలారం సులోచన, రమాదేవి, లింగం యాదవ్, సానం శ్రీనివాస్ గౌడ్, నజరుద్దీన్, బంగారం కుమార్, అక్రమ్ ఖాన్, గొంటి ప్రవీణ్ కుమార్, శ్రీధర్ యాదవ్, శంషుద్దీన్, ప్రవీణ్ యాదవ్, పెద్దగండు శ్రీధర్, నేలటి నరసింహ, నవీన్, అభిషేక్ యాదవ్, మనోహర్ యాదవ్, రాహుల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సిద్ధికి పోరాడాలి:

## పల్లా వెంకటరెడ్డి పిలుపు

షాద్‌నగర్ (రంగారెడ్డి జిల్లా), డిసెంబర్ 18(మన సాక్షి గొంతుక)అమరజీవి, సిపిఐ అగ్రనాయకుడు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మహా విప్లవ నేత అని, ఆయన ఆశయ స్ఫూర్తితో ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త పోరాడాలని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.సిపిఐ శతవార్షికోత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న సురవరం సుధాకర్ రెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పల్లా వెంకటరెడ్డి మాట్లాడారు.



క్రీడాకారులు, పార్టీ నాయకులను ఉద్దేశించి ఆయన అన్నారు: “క్రీడలు మానసిక ఉత్తేజం, దేహ దారుఢ్యాన్ని పెంచుతాయి. మండల కేంద్రంలో ఒక స్టేడియం నిర్మిస్తే గ్రామీణ యువత-యువకులు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుంది. ప్రపంచ దేశాలు అద్భుత స్టేడియాలు నిర్మించి క్రీడలను ప్రోత్సహిస్తుంటే%ౌ% మన ప్రభుత్వాలు మాత్రం క్రీడాకారులకు మొండిచేయి చూపడం బాధాకరం” అని ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు.ఎమ్మెల్సీ నెలికంటి సత్యం మాట్లాడుతూ%ౌ% రంగారెడ్డి జిల్లా పార్టీ నాయకత్వం క్రికెట్ పోటీలు నిర్వహించి యువతను క్రీడల వైపు మళ్లించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఫైనల్ మ్యాచ్‌లో పర్వతాలు సూపర్ కింగ్స్, ఆల్ఫాతి రాయల్ కార్ సిసి జట్లు తలపడగా%ౌ% పర్వతాలు సూపర్ కింగ్స్ ఛాంపియన్‌గా నిలిచింది. విజేతలకు మొదటి ట్రోఫీని ఎమ్మెల్సీ నెలికంటి సత్యం, సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కమిటీ సభ్యులు పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పానుగంటి పర్వతాలు, కే రామస్వామి, టి రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు, లింగం భారతరాజు, నరసింహ, ఆర్ యాదగిరి, ఎం ఏ రియాజ్, కే నరసింహారెడ్డి, షాద్‌నగర్ మండల కార్యదర్శి నర్రగిరి, శేర్లింగంపల్లి మండల కార్యదర్శి కె చందు యాదవ్, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, క్రికెట్ నిర్వాహకులు ప్రవీణ్ కుమార్ గౌడ్, రాజేందర్ గౌడ్, ఎండి ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

%-% పార్టీ డెస్క్

### ప్రశాంతంగా ముగిసిన పంచాయతీ ఎన్నికలు.....

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

మన సాక్షి గొంతుక న్యూస్// ప్రతినిధి మంద అశోక్ ఖమ్మం జిల్లా పరిధిలో మూడు విడతల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.ఖమ్మం జిల్లా పరిధిలో 566 గ్రామ పంచాయతీలకు 566 సర్పంచ్,566 ఉప సర్పంచ్, 5168 వార్డు సభ్యులకు సంబంధించి ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతి ఒక్కరు పూర్తి స్థాయిలో చిత్తశుద్ధితో సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించారని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు రాకుండా కట్టుదిట్టంగా ఎన్నికలను నిర్వహించిన అధికారులు,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.






## ఘనంగా సెమిక్రిస్మస్

## పండుగలు కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామం లొయేసు క్రిస్తు ప్రార్థన మందిరం వారు పాస్టర్ : విజయ రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ కార్యక్రమం నిరవించారు.ఈ కార్యకమానికి ముఖ్య ప్రసంగికులు యేసు క్రిస్తు సువార్త పరిచర్యలు సంఘం పాస్టర్ : కె సంజీవ రావు హైద్రాబాద్ వారు క్రిస్తు పుట్టుకను గూర్చి వాక్య పరిచర్య చేసి యేసు క్రిసు ను మహిమ పరిచారు.ఈ కార్యాక్రమంలో పాస్టర్ : ప్రభాకర్ హాలియా,పాస్టర్ : నేలపట్ల రాములు హాజరుగూడెం,పాస్టర్ : చంద్రపాల్ కొత్తపల్లి,పాస్టర్ : వెంకటేశ్వరు తమ్మడపల్లి,పాస్టర్ : మురళి హాలియా, బ్రదర్: ఇదయ్య హాలియా బ్రదర్ : (మోషే) మొగలయ్య నెల్లికల్, బ్రదర్ : యేసు తెప్పలమడుగు, బ్రదర్: రమేష్ నెల్లికల్, లింగారెడ్డి నక్కల హాలియా (ఇవంజలిస్ట్) మన సాక్షి గోంతుక రిపోర్టర్ నాగార్జున సాగర్ నియోజకవర్గం, బ్రదర్ రాంబాబు హాలియా బ్రదర్: పిలిప్పు అనుముల బ్రదర్ : రమణయ్య తమ్మడపల్లి,బ్రదర్: గోవిందు కొత్తలూరు బ్రదర్: మహేష్ లింగంపల్లిమరియు యేసు క్రిస్తు ప్రార్ధన మందిరం సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నరు.


### ఆలంఖాన్ గూడ గ్రామ సర్పంచిగా కందూరి మాధవి

### శీనివాస్ గౌడ్ 38 ఓట్ల మెజార్టీతో విజయం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండల పరిధిలోని ఆలంఖాన్ గూడ గ్రామ సర్పంచిగా కందూరి మాధవి శ్రీనివాస్ గౌడ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీచేసి 38 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో తనపై ఉన్న నమ్మకంతో తనను సర్పంచ్ గా గెలిపించిన గ్రామస్తులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో విజయం చేకూర్చిన గ్రామస్తులకు రుణపడి ఉంటామన్నారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ అందరిని కలుపుకుని ముందుకు సాగుతామన్నారు. జిల్లాలోనే ఆలంఖాన్ గూడ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు అహర్నిషలు పని చేస్తామని చెప్పారు. సర్పంచిగా గ్రామానికి సేవ చేసే భాగ్యం కల్పించిన గ్రామస్తులకు ధన్యవాదలు తెలిపారు. ఈ విజయం ప్రజలందరిది అని హర్షం వ్యక్తం చేశారు.



# శంకర్‌పల్లి ప్రజలకు శుభవార్త, రెండు ఎక్స్ ప్రెస్ రైళ్లు నిలుపుదల



अश्विनी वैष्णव
Ashwini Vaishnaw

MR/ /......................./2025
Minister of Railways, Information & Broadcasting and Electronics & Information Technology
Government of India

No. 2025/Chg/13/SCR/78

8 DEC 2025

Hon'ble Shri Raghunandan Rao Madhavaneni ji

Kindly refer to our discussion regarding train stoppage at Shankarpalli station for public convenience.

You would be pleased to know that stoppage of train no. 17663/17664 Raichur - Parbhani Express and train no. 17030 Hyderabad - Vijayapura Express at Shankarpalli station have been approved.

With warm regards,

Sincerely,

Ashwini Vaishnaw

Shri Raghunandan Rao Madhavaneni
Hon'ble Member of Parliament
I-94 Boppapur, Akbarpet- Bhoompally
Siddipet Telangana - 502102

Room No : 341, Rail Bhawan, Raisina Road, New Delhi-110001
Tel. : +91-11-23386645, 23381213 Fax : +91-11-23387333

1/1

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ కు రెండు ఎక్స్ ప్రెస్ రైళ్లు రానున్నాయి. ప్రయాణికుల ఇబ్బందుల దృష్ట్యా రాయచూర్–పర్భని ఎక్స్ ప్రెస్, హైదరాబాద్ – విజయపుర ఎక్స్ ప్రెస్ రెండు ట్రైన్ల నిలుపుదలకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవి అంగీకరించారు. పార్లమెంటు సమావేశాల తర్వాత చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి హాజరై రెండు రైళ్లకు జెండా ఊపి ప్రారంభిస్తారని స్థానిక బిజెపి నాయకులు తెలిపారు. మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు పట్టణ, మండల, ప్రయాణికులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## మహాలింగాపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి:

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మండల పరిధిలోని మహాలింగాపురం గ్రామ సర్పంచ్ మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి గురువారం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని నగరంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి నూతన సర్పంచ్ రాగవేందర్ రెడ్డిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాలింగాపురం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సబితా ఇంద్రారెడ్డి సూచించినట్టు సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి తెలిపారు. సబితా రెడ్డిని కలిసిన వారిలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్య రెడ్డి, సొసైటీ చైర్మన్ శశిధర్ రెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, మల్లేష్, భీమ్రావు ఉన్నారు.

# ఘనంగా సెమిక్రిస్మస్ పండుగలు కార్యక్రమం




మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం లింగంపల్లి గ్రామం లోయేసు క్రిస్తు ప్రార్థన మందిరం వారు పాస్టర్ : విజయ రాజు ఆధ్వర్యంలో క్రిస్మస్ కార్యక్రమం నిరవించారు. ఈ కార్యకమానికి ముఖ్య ప్రసంగికులు యేసు క్రిస్తు సువార్త పరిచర్యలు సంఘం పాస్టర్ : కె సంజీవ రావు హైద్రాబాద్ వారు క్రిస్తు పుట్టుకను గూర్చి వాక్య పరిచర్య చేసి యేసు క్రిసు ను మహిమ పరిచారు. ఈ కార్యాక్రమంలో పాస్టర్ : ప్రభాకర్ హాలియా,పాస్టర్ : నేలపట్ల రాములు హాజరుగూడెం,పాస్టర్ : చంద్రపాల్ కొత్తపల్లి,పాస్టర్ : వెంకటేశ్వరు తమ్మడపల్లి,పాస్టర్ : మురళి హాలియా, బ్రదర్: ఇదయ్య హాలియా బ్రదర్ : (మోషే) మొగలయ్య నెల్లికల్, బ్రదర్ : యేసు తెప్పలమడుగు, బ్రదర్: రమేష్ నెల్లికల్, లింగారెడ్డి నక్కల హాలియా (ఇవంజలిస్ట్) మన సాక్షి గోంతుక రిపోర్టర్ నాగార్జున సాగర్ నియోజకవర్గం, బ్రదర్ రాంబాబు హాలియా బ్రదర్: పిలిప్పు అనుముల బ్రదర్ : రమణయ్య తమ్మడపల్లి,బ్రదర్: గోవిందు కొత్తలూరు బ్రదర్: మహేష్ లింగంపల్లిమరియు యేసు క్రిస్తు ప్రార్థన మందిరం సంఘ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నరు.

# పెద్దంపేట ఉప సర్పంచ్ గా కరివేద స్రవంతి రెడ్డి ఎన్నిక.



రామగుండం పట్టణం. మన సాక్షి గొంతుక .రామగుండం పెద్దం పేట గ్రామానికి ఉప సర్పంచ్ గా కరివేద స్రవంతి-శ్రీనివాస్ రెడ్డి ని ఎన్నుకున్నారు. ఆమె గ్రామంలో అందరితో చాలా మర్యాదగా, మంచి మనసున్న వారిగా పేరు గాంచారు. వారి ఇంటికి వెళ్లిన వారికి ఏ బేధం చూడకుండా ఆప్యాయత తో అక్క వదిన అన్న, తమ్ముడు అనే పదజాలం తో పలకరిస్తూ, వచ్చిన వారికి చాయ్, నీళ్ల త్రాగుతారని మర్యాద అలాగే గ్రామం లోని పేద వారికి సేవ చేయాలనే దృఢ కాంక్ష ఆమె ను ఉప సర్పంచిగా ఎన్నుకునేలా చేసింది. అలాగే అధికార పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు అవగాహన కల్పించే విషయ పరిజ్ఞానం ఉండడం ఆమెకు ఎంతగానో తొడపడినట్లు గ్రామ పెద్దలు చెప్తున్నారు.కరివేద స్రవంతి-శ్రీనివాస్ రెడ్డి ఉప సర్పంచ్ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి తన వంతు భాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామస్తులు ఆమెకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.



# మున్సిపాలిటీ కమిషనర్ కి వినతి పత్రం

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కలనాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలం హాలియా మున్సిపాలిటీ హాలియా మున్సిపాలిటీలో తక్షణ దోమల నివారణ చర్యల గురించి హాలియా మున్సిపల్ కమిషనర్ కి దోమల బెడద ఎక్కువగా ఉండటం వలన హాలియా మున్సిపాలిటీ ప్రజలు విష జ్వరాల బారిన పడడం జరుగుతున్నందువలన తక్షణమే హాలియా మున్సిపాలిటీలో దోమల మందు పిచికారి చేయించి హాలియా మున్సిపాలిటీ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా హాలియా మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకులు వర్ర వెంకటరెడ్డి

# అన్నదనంతో ఆదర్శంగా నిలిచిన దంపతులు...



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల జర్నలిస్ట్ పులిరాజు మంజుల పెళ్లి రోజు సందర్భంగా జనగామ జిల్లా గవర్నమెంట్ ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ చేసి ఘనంగా పెళ్లి రోజు వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజ్ మాట్లాడుతూ పెళ్లిరోజు వేడుకలు జరుపుకుంటున్న శ్రీ శ్రీమతి పులి మంజుల రాజు కి శుభాకాంక్షలు తెలియజేశారు .ప్రతి ఒక్కరు సందర్భంగా భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా మీ మీ గ్రామస్థాయి పట్టణస్థాయిలో నిరుపేద కుటుంబాలకు నిరాశ్రయులకు అనాధలకు ఒక పూట ఆకలిని తీర్చి మానవత్వాన్ని చాటుకోవాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు.

# మహాలింగాపురం సర్పంచ్ రాఘవేందర్ రెడ్డిని సన్మానించిన శంకర్‌పల్లి ఆడపడుచులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి (రాజేష్ గౌడ్ గండేటి): శంకర్‌పల్లి మండలం పరిధిలోని మహాలింగాపురం గ్రామ సర్పంచ్ మాచన్నగారి రాఘవేందర్ రెడ్డిని గురువారం శంకర్‌పల్లి పట్టణానికి చెందిన ఆడపడుచులు ఆయనను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి శేష వస్త్రంతో సర్పంచ్ దంపతులను ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు. సర్పంచ్ ను కలిసిన వారిలో పరమేశ్వరి, రాజేశ్వరి, శ్వేత, నీరజ, స్నేహ, పావని ఉన్నారు.



# డిసెంబర్ 23న సింగరేణి దినోత్సవ నిలిపివేయొద్దు - కొనసాగించాలని డిమాండ్.



గోదావరిఖని పట్టణం. మనం సాక్షి గొంతుకగోదావరిఖని కార్పొరేషన్ ఏరియా.ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను.సింగరేణి లో డిసెంబర్ 23 న జరిగే దినోత్సవ వేడుకలు నిలిపివేయొద్దని, కొనసాగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను ఒక ప్రకటన లో యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి లో ప్రతి సంవత్సరం డిసెంబర్ 23 వ తేదీని సింగరేణి దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందేనని, ఈ వేడుకలను గత సంవత్సరం వరకు అన్ని ఏరియా స్థాయిలలో మరియు కొత్తగూడెం లోని కంపెనీ ప్రధాన కార్యాలయంలో యాజమాన్యం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకల ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంపొందించడంలో, గర్వం, ఐక్యత మరియు శ్రామిక శక్తిలో అనుబంధాన్ని పెంపొందించడంలో మరియు ఉద్యోగులు మరియు సంస్థ మధ్య భావోద్వేగ బంధాన్ని బలోపేతం చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయని ఆయన అన్నారు.ఐతే ఇటీవల సింగరేణి దినోత్సవ వేడుకలు నిలిపివేయ బడినట్లు గుర్తింపు సంఘం దృష్టికి వచ్చిందని దీని వల్ల ఉద్యోగులలో నిరాశ, నిరుత్సాహానికి కారణమౌతుందని ఆయన అన్నారు. ఇటువంటి సందర్భాలు కేవలం ఉత్సవంగా మాత్రమే కాకుండా, ఉద్యోగుల ప్రేరణకు మరియు సంస్థ వృద్ధి మరియు వారసత్వానికి శ్రామిక శక్తి యొక్క సమిష్టి సహకారాన్ని గుర్తించడానికి ముఖ్యమైనదని ఆయన అన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవాన్ని పునరుద్ధరించి, గతంలో చేసినట్లుగా, అన్ని ప్రాంతాలలో మరియు కంపెనీ స్థాయిలో కొనసాగించాలని కోరుతూ యాజమాన్యం కు గుర్తింపు సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కనుక యాజమాన్యం గతంలో వలే అన్ని ప్రాంతాల లలో సింగరేణి డే ఉత్సవాలు జరిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి రథ శోభ యాత్ర



గోదావరిఖని పట్టణం మన సాక్షి గొంతుక శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం కమిటీ ఆర్. ఎఫ్. సి. ఎల్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి శ్రీ అయ్యప్ప స్వామి రథ శోభ యాత్ర ఎలుకలుపల్లి గేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ అయ్యప్ప స్వామి రథ శోభ యాత్ర కు అయ్యగారు అశోక్ శర్మ వేద మంత్రాలు పలుకుతూ స్థానిక ప్రజలకు స్వామి వారి ఆశీర్వాదం ఇస్తూ ముందుకు రథం వెళ్ళింది. గురు స్వామి ఆడెపు లక్ష్మి నారాయణ హరిహర సూతని శరణలు పలుకుతూ ఆశీస్సులు అందజేశారు. అయ్యప్ప స్వాములు నృత్యాలు వేస్తూ ప్రజలకు ఉత్సాహన్ని, ఆనందాన్ని, భక్తిని నింపారు. ఈ రథ శోభ యాత్రలో అయ్యప్ప దేవాలయం అధ్యక్షులు బయ్యపు ప్రభంజన్ రెడ్డి కమిటీ సభ్యులు పొన్నం రాజన్నస్వామి, రాజేశం స్వామి జంపాయ స్వామి రమణ స్వామి శీను స్వామి ప్రణీత్ స్వామి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్ప ఆశీర్వాదం పొందారు.

